క్లుప్తంగా

ఎస్ఈ కార్యాలయం ఎదుట ధర్నా

నల్లగొండ : ట్రాన్స్‌కో సీబీడీ–ఎస్ఎంజీ గ్యాంగ్ కార్మికులకు గ్రేడ్–1 జీతం ఇవ్వాలని కోరుతూ కార్మికులు మంగళవారం విద్యుత్ శాఖ ఎస్ఈ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కార్మిక సంఘం అధ్యక్షుడు ఈశ్వర్ రావు, సయ్యద్, శ్రీనివాస్, నాగరాజు, వెంకటేశ్వర్లు, వెంకన్న, శంకర్, కొండల్ పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

రామగిరి(నల్లగొండ): ఎస్ఎఫ్ఐ జిల్లా నూతన అధ్యక్ష కార్యదర్శులుగా ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్ ఎన్నికయ్యారు. మంగళవారం హాలియాలో జరిగిన నల్లగొండ జిల్లా 44వ మహాసభలో తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నరేష్, శంకర్ తెలిపారు.

శాలిగౌరారం : మండలంలోని ఊట్కూరు గ్రామంలో మంగళవారం గౌడ సంఘం గ్రామ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా చిత్తలూరి సత్తయ్య, ఉపాధ్యక్షుడిగా రంగు సైదులు, కోశాధికారిగా కప్పల సురేశ్, కార్యవర్గ సభ్యులుగా సైదుల జానయ్య, భూపతి శ్రీను, కప్పల సతీష్, శ్రీను, చంద్రయ్య, వెంకన్నలు ఎన్నికయ్యారు.

భూ ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి

కేతేపల్లి: మండలకేంద్రంలో ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకుని భూమిని స్వాధీనం చేసుకోవాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు మంగళవారం కేతేపల్లి తహసీల్దారు మధుసూదన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. స్థానిక నిమ్మల చెరువు కింద 817 సర్వే నంబరులో గల అర ఎకరం ప్రభుత్వ భూమిని సమీపంలో వ్యవసాయ భూమి ఉన్న రైతులు ఆక్రమించి చుట్టూ ఫెన్సింగ్ వేశారని తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఎండీ.యూసుఫ్‌జానీ, బయ్య ముత్తయ్య, మట్టి అంతోని ఉన్నారు.

పెరిక కులస్తులు పోటీ చేసేందుకు అవకాశం ఇవ్వాలి

రామగిరి(నల్లగొండ): రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే, ఎంపీగా పోటీ చేసేందుకు పెరిక కులస్తులకు టికెట్లు కేటాయించాలని సూర్యాపేట మున్సిపల్ మాజీ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ రాజకీయ పార్టీలను కోరారు. సోమవారం స్థానిక పీఆర్టీయూ భవన్‌లో ఉమ్మడి నల్లగొండ జిల్లా పురిగిరి క్షత్రియ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు 5 ఎమ్మెల్యే, 2 ఎంపీ సీట్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. పెరికల రాజకీయ ఫోరం చైర్మన్ ముత్తినేని వీరయ్య, జిల్లా అధ్యక్షుడు ముత్తినేని శ్యాంసుందర్, జిల్లా గౌరవ అధ్యక్షుడు మల్లికార్జున్, జనరల్ సెక్రటరీ సముద్రాల రాములు, వెంకటరమణ పాల్గొన్నారు.

మునుగోడులో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం


మాట్లాడుతున్న చలమల్ల కృష్ణారెడ్డి

మునుగోడు : త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం మునుగోడులోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ ఎంపీపీ పోలగోని సత్యం గౌడ్, నన్నూరి విష్ణువర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురిగి నర్సింహగౌడ్, ఎంపీటీసీ భీమనపల్లి సైదులు, పాల్వాయి చెన్నారెడ్డి, చెర్కు జనార్దన్, బాతరాజు సత్తయ్య, పట్టణ అధ్యక్షుడు యరసాని దినేష్, నక్క వెంకన్న పాల్గొన్నారు.

నేడు విద్య, ఉపాధి మేళా

నల్లగొండ : ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన వారికి హైదరాబాద్‌కు చెందిన ఎంఎస్ఎన్ గ్రూప్ ఆఫ్ కంపెనీలో ఉపాధితో పాటు ఉన్నత విద్యా సౌకర్యం కల్పించేందుకు బుధవారం నల్లగొండలోని జ్యోతి ఒకేషనల్ జూనియర్ కాలేజీ జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి పద్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2022–2023 సంవత్సరంలో ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై ఉండాలని ఆమె పేర్కొన్నారు. ఎంపికైన వారికి రూ.11,000 వేతనం, కుటుంబ సభ్యులకు స్టేట్ ఇన్సూరెన్స్ ఇవ్వనున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లోని ప్రఖ్యాత విశ్వ విద్యాలయం నుంచి ఉచిత ఉన్నత విద్య స్పాన్సర్ చేస్తున్నారని తెలిపారు. వివరాలకు 70759 86130, 70956 12963, 98490 03379 ఫోన్ నంబర్లను సంప్రదించాలని పేర్కొన్నారు.

మాదిగలకు టికెట్లు కేటాయించాలి

నకిరేకల్ : తుంగతుర్తి, నకిరేకల్ నియోజకవర్గాల ఎమ్మెల్యే టికెట్లను బీజేపీ నుంచి మాదిగ కులస్తులకు కేటాయించాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాల్వాయి రజనీకుమారి కోరారు. నకిరేకల్‌లో మంగళవారం జరిగిన బీజేపీ కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ రెండు నియోజకవర్గాల్లో 50 వేల పైచిలుకు మాదిగల ఓట్లు ఉన్నాయన్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు యానాల శ్రీనివాస్‌రెడ్డి, దాకయ్య, కొండేటి శ్రీను, బుడిగె సైదులు, నాగయ్యగౌడ్ పాల్గొన్నారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

నల్లగొండ : గురుపూజోత్సవం సందర్భంగా మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని విపస్య స్కూల్‌లో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పాఠశాల చైర్మన్ బండారు ప్రసాద్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భరత్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పట్టణంలోని ప్రేరణ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డి, హెచ్ఎం ఆంటోని భాస్కర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కనగల్ : మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలోని ఆదర్శ, రేగట్టె పాఠశాలల్లో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ మమతను ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నర్సిరెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహ, వెంకటేశ్వర్లు, పద్మావతి, ఖాన్, వెంకన్న పాల్గొన్నారు.

నకిరేకల్ : మండలంలోని పాలెం ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం గురుపూజోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఉపాధ్యాయులకు విద్యార్థులు పుష్పాల అందించి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం వంటల వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు తాటిపాముల నర్సింహమూర్తి పాల్గొన్నారు.

కట్టంగూర్ : జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని మంగళవారం మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో హెచ్ఎంలు సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులు ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి, మెమెంటోలు అందజేసి ఘనంగా సన్మానించారు.

శాలిగౌరారం: ఉపాధ్యాయ దినోత్సవాన్ని మంగళవారం మండలంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


ప్రేరణ పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు


నల్లగొండ : ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న బండారు ప్రసాద్


శాలిగౌరారం : గీతాంజలి పాఠశాలలో..


నకిరేకల్ : పాలెం పాఠశాలలో గురుపూజోత్సవం


కనగల్ : ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ మమతను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

యువత అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

నల్లగొండ రూరల్ : యువత అభివృద్ధిలో భాగస్వాములు కావాలని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. నల్లగొండ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు మంగళవారం ఎమ్మెల్యే నివాసంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములుగా ఉండాలని కోరారు. పార్టీలో చేరినవారిలో ముశంపల్లి, కాకుల కొండారం, రసూల్‌పురం గ్రామాలకు చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, బీఆర్ఎస్ నల్లగొండ మండల అధ్యక్షుడు దేప వెంకట్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు బకరం వెంకన్న, ఎంపీటీసీ రాజ్‌పేట్ మల్లేష్ గౌడ్, సర్పంచ్ వెంకట్ రెడ్డి, గోపాల్ రెడ్డి, బడుపుల శంకర్, తిరుమలేష్ గౌడ్, నూకల గట్టయ్య యాదవ్, బద్రీ, నగేష్ తదితరులు పాల్గొన్నారు.


చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కంచర్ల

ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని వినతి

ఈ నెల 18 నుంచి 22 వరకు జరగనున్న పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ చేసి బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డికి మంగళవారం ఎమ్మార్పీఎస్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ కందుకూరి సోమన్న, కో ఇన్‌చార్జ్ బోడ సునిల్, నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొజ్జ చిన్న, కందుల మోహన్, మండల అధ్యక్షుడు బొజ్జ దేవయ్య, సత్యనారాయణ, నవీన్, వెంకన్న, సాయికుమార్, రాజు ఉన్నారు.

ఆటోనగర్ సాధనకు కృషి చేస్తా

రామగిరి(నల్లగొండ): జిల్లా కేంద్రంలో ఆటోనగర్ సాధనకు తన వంతు పూర్తి సహకారం అందిస్తానని, అందుకోసం 5 నుంచి 10 ఎకరాల స్థలాన్ని కేటాయించేందుకు కృషి చేస్తానని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం కేసీఆర్ ఆటోనగర్ సాధన సమితి ఆధ్వర్యంలో ఓ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటుచేసిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కార్లు, ఆటోల సర్వీసింగ్ సెంటర్లు, అన్ని రకాల మెటీరియల్స్ ఒకేచోట ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. వెంకటేశ్వరరావు, ఎండీ గని, షేక్ హుస్సేన్, వాసు పాషా, మునీర్, మారుతి నాగేశ్వరరావు, రీటచ్ వెంకట్‌రెడ్డి, సైదిరెడ్డి, ప్రభాకర్, రఫీ, బాబా, రాము, చాంద్ భాయ్, ఇక్బాల్, శంకర్, జగదీశ్వర్ రెడ్డి, సైదులు, సయ్యద్, యాకోబు, నజీర్, సైదుబాబు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి పేదలకు వరం

నల్లగొండ టూటౌన్ : సీఎం సహాయ నిధి పేదలకు వరం అని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. పలు ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొందిన నల్లగొండ నియోజకవర్గంలోని 279 మందికి మంజూరైన రూ.1,06,65000 విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంగళవారం వీటీ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కేసీఆర్ ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలని కోరారు. మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, కనగల్ ఎంపీపీ కరీంపాషా, పీఏసీఎస్ చైర్మన్లు వంగాల సహదేవరెడ్డి, పాశం సంపత్‌రెడ్డి, దేప వెంకట్‌రెడ్డి, బోనగిరి దేవేందర్, బొమ్మరబోయిన నాగార్జున పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కంచర్లకు వీఏఓల సన్మానం

కనగల్ : ప్రభుత్వం ఇటీవల వీఏఓల జీతాలు పెంచడంతో మంగళవారం నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డిని ఆయన నివాసంలో కనగల్ వీఏఓలు కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కరీంపాషా, జెడ్పీటీసీ చిట్ల వెంకటేశంగౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అయితగోని యాదయ్యగౌడ్, పీఏసీఎస్ చైర్మన్లు వంగాల సహదేవరెడ్డి, దోటి శ్రీనివాస్ ఏపీఎం బత్తుల నరహరి పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే సీఎం కేసీఆర్ లక్ష్యం


చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

మర్రిగూడ : రైతుల సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో శివన్నగూడ రైతు సేవా సహకార సంఘంలో రుణమాఫీ పొందిన 625 మంది రైతులకు రూ.4.39కోట్ల విలువ గల చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు 24గంటల ఉచిత విద్యుత్ అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి రక్షిత మంచినీటిని అందించడంతోపాటు సాగునీరు అందించేందుకు శివన్నగూడ, కిష్టరాయనపల్లి రిజర్వాయర్లను నిర్మిస్తున్నామని తెలిపారు. ఫ్లోరైడ్ భూతాన్ని తరిమిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఎఫ్ఏసీఎస్ చైర్మన్ బాలం నర్సింహ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డీసీఓ కిరణ్‌కుమార్, ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి, రైతుబంధు సమితి మండల కన్వీనర్ బచ్చు రామకృష్ణ, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దంటు జగదీశ్వర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోటకూరి శంకర్, మునగాల నారాయణరావు, మునగాల వెంకటేశ్వర్‌రావు, సర్పంచ్ నల్ల యాదయ్య, పాక నగేష్‌యాదవ్, సిలివేరు విష్ణు, దాసరి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనం ఇవ్వాలి

నాంపల్లి : ఆశ వర్కర్లకు కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలని కోరుతూ ఆశ వర్కర్ల సంఘం మండల అధ్యక్షురాలు రమావత్ కవిత ఆధ్వర్యంలో ఆశ వర్కర్లు మంగళవారం స్థానిక వైద్యాధికారి మహ్మద్ ఇక్బాల్‌కు వినతి పత్రం అందజేశారు. సంఘం మండల కార్యదర్శి దేపావత్ సునీత, ఉపాధ్యక్షురాలు ఎదుళ్ల సునీత, మమత, రజిని, అరుణ, అలివేలు, సైదమ్మ, విజయలక్ష్మీ, శోభ, యాదమ్మ, లక్ష్మమ్మ, కౌసల్య, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో రక్తదాన శిబిరం

చండూరు : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని మంగళవారం ఎంపీపీ పల్లె కళ్యాణి ప్రారంభించారు. అధికారులు, కార్యదర్శులు, ఆస్పత్రి సిబ్బంది రక్తదానం చేశారు. డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ వేణుగోపాల్‌రెడ్డి, వైద్యులు మాస రాజు, సంధ్య, బెస్లీ, సూపర్‌వైజర్లు వెంకటరమణ, నర్సింహారావు పాల్గొన్నారు.

కాల్వ ఆధునీకరణ పనులు వేగవంతం చేయిస్తాం


ధర్మారెడ్డిపల్లి కాల్వను పరిశీలిస్తున్న నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

చిట్యాల: కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో చిట్యాల, రామన్నపేట మండలాలకు సాగునీరు అందించే ధర్మారెడ్డిపల్లి కాల్వ ఆధునీకరణ పనులు ఇన్నాళ్లు ముందుకు సాగలేదని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నూతన ప్రతిపాదనలతోపాటు మరో కాంట్రాక్టర్‌కు కాల్వ ఆధునీకరణ బాధ్యతలు అప్పగించి పనులు వేగవంతంగా చేయిస్తామని తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని గోకారం గ్రామ శివారులో ధర్మారెడ్డిపల్లి కాల్వను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హైదరాబాద్‌లో పడుతున్న వర్షాలతో కాల్వలోకి నీరు వచ్చి చేరుతోందని వెంటనే ఐబీ అధికారులు పరిశీలించి కాల్వలో పేరుకుపోయిన చెత్త, గుర్రపు డెక్కను తొలగించాలని ఆదేశించారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు అందజేత

- ఎంపికైన ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంలు, పీజీటీలు, టీజీటీలు, ఎస్జీటీలు, కేజీబీవీ ఎస్ఓలు

రామగిరి (నల్లగొండ) : పీజీటీలు.. ఎస్. ఉషారాణి మోడల్ స్కూల్ చింతపల్లి, రామ్‌నాథ్ నేత మోడల్ స్కూల్ బొత్తలపాలెం, దామరచర్ల, కె.జయంతి మోడల్ స్కూల్ కంపాసాగర్ , ఎం. నాగరాజు మోడల్ స్కూల్ గుండ్లపల్లి, బి.మల్లయ్య మోడల్ స్కూల్ కొర్లపహడ్, కేతేపల్లి, జె.ఎల్లేష్ మోడల్ స్కూల్ వల్లాల, శాలిగౌరారం, ఎ.రవి, మోడల్ స్కూల్ కంపాసాగర్, త్రిపురారం, బి. ఆనంద్ మోడల్‌స్కూల్ కంపాసాగర్, త్రిపురారం, సీహెచ్.నాగరాజు మోడల్ స్కూల్ వేములపల్లి, డి. సుజాత మోడల్ స్కూల్ నేరడుగొమ్ము, ఎం.బీక్య మోడల్ స్కూల్ నేరడుగొమ్ము,

టీజీటీ

కె.శ్రీనివాస్ మోడల్ స్కూల్ నిడమనూర్, ఎన్. అనిత మోడల్‌స్కూల్ వల్లాల, జి.జ్యోతి మోడల్ స్కూల్ వల్లాల, వి. పున్నయ్య మోడల్ స్కూల్ తుంగపహడ్ మిర్యాలగూడ

ఎస్జీటీ

జె.మమత ఎంపీపీఎస్ ఆలగడప మిర్యాలగూడ, మిర్యాల సోమయ్య ఎంపీపీఎస్ పలివెల, మునుగోడు, ఎ.శ్రీను ఎంపీపీఎస్ అడవిదేవులపల్లి, జి. ఆశలత ఎంపీపీఎస్ అడవిదేవులపల్లి, వి.మధుసూదన్‌రెడ్డి ఎంపీపీఎస్ బంజార తండా, అడవిదేవులపల్లి, పి.మౌనిక ఎంపీపీఎస్ అడవిదేవులపల్లి, కె. జితేందర్‌రెడ్డి ఎంపీపీఎస్ మారెపల్లి అనుముల, ఎం.నర్సింహ్మారెడ్డి ఎంపీపీఎస్ కుమ్మరికుంట కాల్వ, అనుముల, ఎస్.వెంకట్‌రెడ్డి ఎంపీపీఎస్ పంగ్వానికుంట తండా, అనుముల, ఒ.సరిత యూపీఎస్ ఇబ్రహీంపేట అనుముల, ఎస్‌డీ.అహ్మద్ ఎంపీపీఎస్ పంగవానికుంట, అనుముల, పి.వెంకటేశ్వర్లు ఎంపీపీఎస్ పాగిల్ల, చందంపేట, ఆర్.శ్రీనివాసచారి ఎంపీపీఎస్ అంగడిపేట చండూర్, వి.సైదులు ఎంపీపీఎస్ శిర్దేపల్లి, చండూర్, వి.భిక్షపతి ఎంపీపీఎస్ చండూర్, వి.పావని ఎంపీపీఎస్ బోడంగిపర్తి చండూర్, బి. శ్రీను ఎంపీపీఎస్ నర్సింహాపురం చింతపల్లి, డి. శ్రీనివాస్ ఎంపీపీఎస్ పీకే మల్లేపల్లి, చింతపల్లి, గిరి వెంకటయ్య ఎంపీపీఎస్ చౌళ్లతండా, చింతపల్లి, కె. రమాదేవి ఎంపీపీఎస్ చౌళ్లతండా, చింతపల్లి, కె.శివరంగాచారి ఎంపీపీఎస్ కొరమనసింగ్ తండా, చింతపల్లి, ఎల్.ఇంద్రశేఖర్‌రెడ్డి యూపీఎస్ తక్కెలపల్లి, చింతపల్లి, టి.జాన్సిరాణి, యూపీఎస్ నెల్వలపల్లి, చింతపల్లి, ఎం.నారాయణరెడ్డి యూపీఎస్ ఉమ్మాపురం, చింతపల్లి, బి.విజయ ఎంపీపీఎస్ నేరడ, చిట్యాల, కె.శోభారాణి ఎంపీపీఎస్ చిన్నకాపర్తి చిట్యాల, ఎ.వెంకన్న ఎంపీపీఎస్ దిల్వార్‌పూర్, దామరచర్ల, కె. అలివేలు మంగమ్మ ఎంపీపీఎస్ దేవరకొండ, ఐ.శేఖర్ యూపీఎస్ ఎర్రారం గుండ్లపల్లి, కె.జయప్రకాష్‌రెడ్డి యూపీఎస్ వట్టికోడ్ గుర్రంపోడ్, కె. అరవింద యూపీఎస్ మైలారం కనగల్, ఎం. సంతోష ఎంపీపీఎస్ రేగట్టె కనగల్, షేక్. షహిదాబేగం ఎంపీపీఎస్ జి. యడవల్లి కనగల్, ఎన్.జ్యోతి ఎంపీపీఎస్ బోయినపల్లి కనగల్, ఎ.రాములు యూపీఎస్ దర్వేశిపురం, కనగల్, జి.రామ్‌రెడ్డి ఎంపీపీఎస్ కట్టంగూర్, రాధ ఎంపీపీఎస్ అయిటిపాముల కట్టంగూర్, ఎస్.నారాయణ ఎంపీపీఎస్ గార్లబావిగూడెం , కట్టంగూర్, వి. సత్యనారాయణ ఎంపీపీఎస్ కొండకిందిగూడెం కేతేపల్లి డి.దామోదర్ ఎంపీపీఎస్ గాజీనగర్ తండ, కొండమల్లేపల్లి, చంద్రశేఖర్ ఎంపీపీఎస్ కరోబార్‌తండా కొండమల్లేపల్లి, ఎ.అంజయ్య ఎంపీపీఎస్ గాజీనగర్ కొండమల్లేపల్లి, ఈ.పద్మ ఎంపీపీఎస్ వేణుగోపాలపురం మాడ్గులపల్లి, ఎం.సాంబశివరెడ్డి ఎంపీపీఎస్ తోపుచర్ల మాడ్గులపల్లి, సత్తయ్య యూపీఎస్ చిరుమర్తి, మాడ్గులపల్లి, ఎస్. వెంకటయ్య ఎంపీపీఎస్ ఇందుగుల మాడ్గులపల్లి, ఎ.శ్రీనివాస్‌రెడ్డి ఎంపీపీఎస్ ఎర్రగండ్లగూడెం మర్రిగూడ, డి.సీతారాములు ఎంపీపీఎస్ నాన్యతండ మిర్యాలగూడ, కె.అనంతరెడ్డి ఎంపీపీఎస్ జడ్‌పీ గూడెం, మిర్యాలగూడ, ఎండీ. భషరత్‌అలీ ఎంపీపీఎస్.షాబ్‌నగర్ మిర్యాలగూడ, ఆర్.సైదులు యూపీఎస్ లక్ష్మీపురం మిర్యాలగూడ, టి.సునంద యూపీఎస్ ఈదులగూడెం మిర్యాలగూడ, ఎన్.జానకమ్మ ఎంపీపీఎస్ షాబ్‌నగర్ మిర్యాలగూడ, బి.రవీందర్ యూపీఎస్ పులిపలుపుల మునుగోడు, డి.వెంకట్ రెడ్డి ఎంపీపీఎస్ లక్ష్మీదేవిగూడెం మునుగోడు, జీ. వెంకటయ్య ఎంపీపీఎస్ కొంపల్లి మునుగోడు, జె. సునిత ఎంపీపీఎస్ జమస్తాన్‌పల్లి మునుగోడు, ఎం. సుమిత్ర ఎంపీపీఎస్ కొంపల్లి మునుగోడు, ఎండీ నూర్జహాన్ ఎంపీపీఎస్ మునుగోడు, వి. సరళ ఎంపీపీఎస్ పలివెల మునుగోడు, ఎం. నర్సయ్య ఎంపీపీఎస్ చందుపట్ల నకిరేకల్, నీలా మాధవి ఎల్ఎఫ్‌పీఎం నల్లగొండ, ఎండీ.షాహిన్ తయ్యబ్ జీపీఎస్ మాన్యంచెల్క నల్లగొండ, నసీమున్నీసాబేగం జీపీఎస్ అబ్బాసియా కాలనీ నల్లగొండ, వై.మధుసూదన్‌రెడ్డి ఎంపీపీఎస్ మర్రిగూడ నల్లగొండ, ఎం. లలితాకుమారి జీపీఎస్ బొట్టుగూడ నల్లగొండ, పి. శ్రవణ్‌కుమార్ జీపీఎస్ పోలీస్ లైన్ నల్లగొండ, టి. భాగ్యలక్ష్మి ఎంపీపీఎస్ పెద్దాపురం, నాంపల్లి, ఎన్. సైదులు ఎంపీపీఎస్ తుమ్మలపల్లి, నాంపల్లి, బి. రామకృష్ణ యూపీఎస్ మేడారం, పీఏపల్లి, జి.రవికుమార్ ఎంపీపీఎస్ బాలాజీనగర్ పీఏపల్లి, కొత్త వెంకట్‌రెడ్డి యూపీఎస్ భీమనపల్లి పీఏపల్లి, పి.రాంబాబు ఎంపీపీఎస్ కొండాపురం పీఏపల్లి, ఎస్‌కె రిజ్వాన్ ఎంపీపీఎస్ సూరేపల్లి పీఏపల్లి, డి.నిర్మల కుమారి యూపీఎస్ పైలాన్ పెద్దవూర, ఎం. వరలక్ష్మి ఎంపీపీఎస్ పైలాన్ పెద్దవూర, పి.వినోద ఎంపీపీఎస్ బండవారిగూడెం తిప్పర్తి, పి. చక్రు, ఎంపీపీఎస్ గంగన్నపాలెం తిప్పర్తి, బి. మధుసూదన్‌రెడ్డి యూపీఎస్ బోయగూడెం తిరుమలగిరిసాగర్, కె.కమలమ్మ ఎంపీపీఎస్ దుబ్బతండా త్రిపురారం, పి.సరస్వతి ఎంపీపీఎస్ మొల్కపట్నం వేములపల్లి, హనుమంతు ఎంపీపీఎస్ తీడేడు చింతపల్లి, ఎస్. రేణుక ఎంపీపీఎస్ మల్లేపల్లి, చింతపల్లి, డి.యాదయ్య ఎంపీపీఎస్ ఉరుమడ్ల, చిట్యాల, బిల్కిస్ ఎంపీపీఎస్ దేవరకొండ, ఎం.శ్రీదేవి ఎంపీపీఎస్ కొప్పోలు గుర్రంపోడ్, వి.శివకుమార్ ఎంపీపీఎస్ మోపోరిగూడెం గుర్రంపోడ్, ఎండీ.జాన్‌ఖాన్ యూపీఎస్ తుర్కపల్లి, కనగల్, ఆర్.చంద్రమ్మ ఎంపీపీఎస్ ముత్తినేనిగూడెం కనగల్, పి.సాయిలు ఎంపీపీఎస్ పరడ కట్టంగూర్, కె. వెంకటయ్య ఎంపీపీఎస్ కొర్లపహడ్ కేతేపల్లి, జె.రాంప్రసాద్ ఎంపీపీఎస్ విప్పలగూడెం కేతేపల్లి, జె.విజయలక్ష్మి యూపీఎస్ చిరుమర్తి, మాడ్గులపల్లి, పి .సువర్ణ యూపీఎస్ తిరుగండ్లపల్లి మర్రిగూడ, ఆర్.యాదగిరి యూపీఎస్ లెంకలపల్లి మర్రిగూడ, ఎస్.కృపాకరచారి ఎంపీపీఎస్ తానేదార్‌పల్లి మర్రిగూడ, ఎం. స్టీవెన్ కుమార్ ఎంపీపీఎస్ ప్రకాష్‌నగర్ మిర్యాలగూడ, వి.వెంకటేశ్వర్లు ఎంపీపీఎస్ అన్నారం (బి) మిర్యాలగూడ, డి.నాగులు యూపీఎస్ ముల్కలకావుల మిర్యాలగూడ, వి.రమేష్ ఎంపీపీఎస్ జి.నకిరేకల్ మిర్యాలగూడ, వి.వెంకటేశ్వర్లు ఎంపీపీఎస్ అన్నారం మిర్యాలగూడ, ఎన్.రామేశ్వర్ ఎంపీపీఎస్ కల్వకుంట్ల మునుగోడు, జి. మేరీ ఎంపీపీఎస్ తుర్కగూడెం మునుగోడు, వి. రమేష్ ఎంపీపీఎస్ నకిరేకల్, జి.రాము, ఎంపీపీఎస్ మహ్మదాపురం నల్లగొండ, షాజతబస్సుం జీపీఎస్ పానగల్ నల్లగొండ, ధనుంజమ్మ జీపీఎస్ డైట్ నల్లగొండ, కె. ఉషాలత ఎంపీపీఎస్ పెద్దాపురం నాంపల్లి, ఎస్. ఆంజనేయులు ఎంపీపీఎస్ నక్కలపల్లి నార్కట్‌పల్లి, జి.మాధవిలత ఎంపీపీఎస్ నెమ్మాని నార్కట్‌పల్లి, టి. జాన్సి ఎంపీపీఎస్ నిడమనూర్, ఎన్.సుదర్శన్ ఎంపీపీఎస్ ఇండ్లకోటయ్యగూడెం, నిడమనూర్, ఎల్.రవికాంత్ ఎంపీపీఎస్ శాలిగౌరారం, కె.శకుంతల ఎంపీపీఎస్ అడ్లూరు శాలిగౌరారం, శ్రీనివాస్ ఎంపీపీఎస్ వల్లాల శాలిగౌరారం, జి.ప్రభాకర్‌రెడ్డి ఎంపీపీఎస్ చిత్తలూరు శాలిగౌరారం, ఆర్.వెంకటప్రసాద్ ఎంపీపీఎస్ తక్కెళ్లపహడ్ శాలిగౌరారం, వై. అంజయ్య ఎంపీపీఎస్ ఆకారం శాలిగౌరారం, కె. నరేందర్ ఎంపీపీఎస్ ఎల్లాపురం తండా, తిరుమలగిరిసాగర్, వై.నరేందర్ ఎంపీపీఎస్ ఎల్లాపురం తండా, తిరుమలగిరిసాగర్, బి.నాగేశ్వరి ఎంపీపీఎస్ దుగ్గేపల్లి, త్రిపురారం, కె.లక్ష్మమ్మ ఎంపీపీఎస్ పెద్దదేవులపల్లి, త్రిపురారం.

ఎస్ఓ

సంధ్యారాణి కేజీబీవీ మునుగోడు .

నాంపల్లిని రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలి

నాంపల్లి : పాత తాలుకా కేంద్రమైన నాంపల్లి మండలాన్ని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం అఖిలపక్ష నాయకులు నాంపల్లి తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా తెలంగాణ అమర వీరుల ఆశయాల సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు కొరె సాయిరాం మాట్లాడుతూ నాంపల్లి మండలానికి చింతపల్లి, మర్రిగూడెం, గుర్రంపోడ్ మండలాలు సమానా దూరంలో ఉంటాయని, నాంపల్లిని రెవెన్యూ డివిజన్ చేస్తే ఆయా మండలాల ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయని అన్నారు. పార్టీలకు అతీతంగా ఈ ప్రాంత అభివృద్ధి కోసం పోరాటం చేయాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు గాదెపాక వేలాద్రి, బీఎస్పీ మండల అధ్యక్షుడు పల్లేటి వినోద్‌కుమార్, బీజేవైఎం మండల అధ్యక్షుడు నాంపల్లి సతీష్, టీడీపీ మండల అధ్యక్షురాలు మొగుదాల పార్వతమ్మ, మంగి మహేష్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గాదెపాక సైదులు, అంజి, శివకుమార్, వెంకటయ్య, కోటేష్, లింగస్వామి, రాంబాబు, ప్రవీణ్, ప్రకాశ్ పాల్గొన్నారు.


ధర్నా చేస్తున్న అఖిలపక్ష నేతలు

రాజగోపాల్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం


పాలాభిషేకం చేస్తున్న నాయకులు

చండూరు : చండూరు రెవెన్యూ డివిజన్‌గా ఏర్పడడంపై హర్షం వ్యక్తం చేస్తూ చండూరులో మంగళవారం బీజేపీ నాయకులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాజగోపాల్‌రెడ్డి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయడం వల్లే చండూరు రెవెన్యూ డివిజన్‌గా ఏర్పడిందని అన్నారు. బీజేపీ మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాతవెంకటేష్ యాదవ్, కౌన్సిలర్లు గుంటి వెంకటేశం, అనంత మంగమ్మగిరిధర్, బీజేపీ జిల్లా నాయకులు కొత్తపాటి సతీష్, కోడి శ్రీనివాసులు, కట్ట భిక్షం, సురేందర్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు అన్నెపర్తి యాదగిరి, పందుల సత్యంగౌడ్, భూతరాజు స్వామి తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికిపాలాభిషేకం

చండూరు : చండూర్‌ను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ప్రాథమిక ఉత్తర్వులు జారీ చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ చండూరులో మంగళవారం బీఆర్ఎస్ నాయకులు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు భూతరాజు దశరథ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న, చైర్మన్ కోడి సుష్మ వెంకన్న, గ్రంథాలయ చైర్మన్ తెలుకుంట్ల రాజకుమారి శేఖర్, కౌన్సిలర్ అన్నెపర్తి శేఖర్, చొప్పరి అనురాధ వెంకన్న, మధుసూదన్‌రావు, అనిల్‌రావు, మొగుదాల వెంకన్న, పున్న సైదులు తదితరులు పాల్గొన్నారు.


పాలాభిషేకం చేస్తున్న నాయకులు

'ముదిరాజ్‌లను విస్మరిస్తే ఓటమి తప్పదు'

మునుగోడు: త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ముదిరాజ్ కులస్తులకు ఎమ్మెల్యే టికెట్ కేటాయించకుంటే బీఆర్ఎస్ పార్టీకి ఓటమి తప్పదని ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు జెట్టి గణేష్, సూర శంకర్ అన్నారు. మంగళవారం మునుగోడులో నిర్వహించిన ముదిరాజ్‌ల సంఘం మండల ఆత్మీయ సమ్మేళనంలో వారు మాట్లాడారు. మునుగోడులో అభ్యర్థిని మార్చకుంటే ముదిరాజ్ కులానికి చెందిన నాయకుడిని బరిలో నిలిపి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని ఓడిస్తామని అన్నారు. కాయితం వెంకన్న, వనం లింగయ్య, వీరమళ్ల సైదులు, పందుగ అశోక్, ఆకుల అనిల్, జగన్ పాల్గొన్నారు.

గోనె సంచుల సరఫరాలో అవకతవకలు !

చిట్యాల: వెలిమినేడు పీఏసీఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు సమయంలో సరఫరా అయిన ఖాళీ గోనె బస్తాల విషయంలో లక్షలాది రూపాయల అవకతవకలు జరిగాయని మంగళవారం పీఏసీఎస్ చైర్మన్ రుద్రారపు భిక్షం అధ్యక్షతన జరిగిన పాలకవర్గ సమావేశంలో డైరెక్టర్లు ఆరోపించారు. జిల్లా సహకార బ్యాంకు మేనేజర్ మదన్‌మోహన్‌కు అవకతవకలపై ఫిర్యాదు చేసినట్లు పీఏసీఎస్ డైరెక్టర్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు డైరెక్టర్లు మాట్లాడుతూ వెలిమినేడు పీఏసీఎస్ పరిధిలో 2020 నుంచి 2023 వరకు యాసంగి, వానాకాలం సీజన్‌లలో గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పీఏసీఎస్ సిబ్బంది లక్షలాది రూపాయల విలువ గల సుమారు 35,741 బస్తాలు, 30 నల్ల పట్టాల కొరత చూపించారని ఆరోపించారు. ఇన్‌చార్జ్ సీఈఓగా ఉన్న రాజిరెడ్డిని గోనె బస్తాల విషయంపై పాలకవర్గ సమావేశంలో డైరెక్టర్లు ప్రశ్నించగా సీఈఓ పదవికి రాజీనామా చేసినట్లు పేర్కొన్నారు. గత ఐదు పాలకవర్గ సమావేశాల్లో జమ, ఖర్చులకు సంబంధించిన లెక్కల వివరాలను తెలుపడం లేదన్నారు. జరిగిన అవినీతిపై వెంటనే విచారణ జరిపి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని పాలకవర్గ సభ్యులు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్‌లు పిశాటి భీష్మారెడ్డి, ఏనుగు రఘుమారెడ్డి, గంగాపురం భాస్కర్‌గౌడ్, ఎదుళ్ళ అజిత్‌రెడ్డి, అంజిరెడ్డి, కవిత, అచ్చమ్మ, సత్తిరెడ్డి, శ్రీరాములు పాల్గొన్నారు.

వైభవంగా బోనాల వేడుకలు

మర్రిగూడ : మండల కేంద్రంలోని శ్రీ మడియాల మాచిదేవుడు సీతాలమ్మ ఈదమ్మ ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవంలో భాగంగా మంగళవారం బోనాల పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రజుమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు పగడాల అంజయ్య, రజక సంఘం మండల అధ్యక్షుడు కొలుకులపల్లి యాదయ్య, మాజీ ఎంపీటీసీ వెంకటంపేట బాలయ్య, పగడాల లింగయ్య, సిలివేరు పెద్దయ్య, పగడాల రఘు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

రెండోరోజుకు చేరిన సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగుల దీక్షలు


మద్దతు తెలుపుతున్న నాగం వర్షిత్‌రెడ్డి

నల్లగొండ : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగులు కలెక్టరేట్ వద్ద నిర్వహిస్తున్న దీక్షలు మంగళవారం రెండోరోజుకు చేరాయి. వారి దీక్షకు బీజేపీ రాష్ట్ర నాయకుడు నాగం వర్షిత్ రెడ్డి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సోమయ్య, సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు తిరందాసు సంతోష్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు యాట వెంకట్, యూనియన్ నాయకులు కంచర్ల మహేందర్,పగిడిపాటి ప్రవీణ్, కునుకుంట్ల కొండయ్య, అంబర్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.